పసలేని పవన్ ప్రసంగం



మద్యం షాపు వద్ద ఉన్న జనసేన నాయకులు

గిద్దలూరు రూరల్: పవన్ కల్యాణ్ ప్రసంగం పసలేకుండా సప్పగా సాగడంతో కూటమి పార్టీల శ్రేణుల్లో నీరసం కనిపించింది. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన కూడలి వద్ద జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ బహిరంగ సభ ప్రసంగంలో క్లారిటీ లేకపోవడంతో వచ్చిన వారంతా ప్రసంగం మధ్యలోనే వెనుదిరిగారు. సినిమా హీరోగా ఆయనను అభిమానించే కొంతమంది మాత్రమే హాజరవడంతో ఆశించిన స్థాయిలో జనాలు కనిపించలేదు. మూడు పార్టీల కూటమి నాయకులు మద్యం, డబ్బు ఇచ్చి పవన్ బహిరంగ సభకు తరలించేందుకు ప్రయత్నించారు. మద్యం మత్తులో ఊగుతూ ఒకే బైక్‌పై ముగ్గురునలుగురు ఎక్కి రోడ్లపై చక్కర్లు కొట్టారు. ఓటు లేని వారితో కూడా పార్టీ జెండాలు చేతపట్టించి కేకలు వేయించారు. ఒంగోలు–నంద్యాల ప్రధాన రహదారిపై పవన్ ప్రసంగం ఏర్పాటు చేయడం ద్వారా ఎక్కువ మంది జనాలు కనిపించాలని చేసిన ప్రయత్నం విఫలమైంది. జనసేన పార్టీ జెండాలు చేత పట్టి మద్యం షాపుల వద్ద నిలుచుని పూటుగా మద్యం సేవించే వారు అధికంగా కనిపించారు. ఇంత పెద్ద స్టార్ వస్తే.. తక్కువ మంది హాజరవడంపై విమర్శలు వినిపించాయి.

బాబు నోట..అబద్ధాల మూట

- పొదిలి ప్రజాగళం సభలో పాత పాటే
- బాబు సోది వినలేక మధ్యలోనే వెనుదిరిగిన జనం
- బాబు ప్రసంగంపై ఆ పార్టీ నేతలే నిట్టూర్పు

పొదిలి/మార్కాపురం/మార్కాపురం రూరల్:

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పదే పదే అబద్ధాలు వల్లె వేయడం రివాజుగా మారింది. అధికారంలోకి ఉన్న ఐదేళ్లూ జిల్లాను కరువు ముంగిట్లో ఉంచి గాలికి వదిలేశాడు. అధికారం పోయిన తర్వాత పలుమార్లు జిల్లా పర్యటనకు వచ్చారు. వచ్చినప్పుడుల్లా జిల్లాను అభివృద్ధి చేశానంటూ కల్లబొల్లి మాటలు చెబుతున్నాడు. ఎన్నికల వేళ రెండు పర్యాయాలు మార్కాపురం నియోజకవర్గానికి వచ్చాడు. వెలిగొండ పనులు తన హయాంలోనే ఎక్కువ శాతం జరిగాయంటూ ప్రజలను మోసం చేస్తున్నాడు. వాస్తవానికి ఆయన హయాంలో రెండు కిలోమీటర్లు కూడా పనులు జరగలేదు. ఇచ్చిన నిధులను తన బినామీ కాంట్రాక్టర్‌కు కట్టబెట్టాడు. వాస్తవాలను వక్రీకరిస్తూ సరికొత్తగా వెలిగొండ నుంచి కృష్ణా జలాలను పశ్చిమ ప్రకాశానికి ఇస్తానంటూ బూటకపు హామీలిస్తున్నాడు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పోలవరం తరువాత అత్యంత ప్రాధాన్యత ప్రాజెక్టుగా వెలిగొండను తీసుకుంది. పనులను వేగంగా పూర్తి చేసింది. ఇటీవల సీఎం ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. పొదిలి పట్టణాన్ని ఏనాడూ పట్టించుకొని టీడీపీ ఈ రోజు అభివృద్ధి చేస్తానంటూ ప్రగల్భాలు పలకడంపై జనం చీదరించుకుంటున్నారు. వెలిగొండ ద్వారా పొదిలి పట్టణానికి నీళ్లిస్తానని చంద్రబాబు చెప్పడంపై పార్టీ శ్రేణులు నివ్వెరపోతున్నారు. శుక్రవారం పొదిలి పట్టణంలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభకు పొరుగు జనాలను తీసుకువచ్చారు. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసంతో విసుగు చెందిన అద్దె జనం మధ్యలోనే వెనుదిరిగారు. చంద్రబాబు మాట్లాడుతున్నప్పుడు జనం నుంచి స్పందన కరువైంది. ఏం తమ్ముళ్లూ పొదిలిలో నీటి సమస్య ఉంది కదా అంటే స్పందించే వారే కరువయ్యారు. మేనిఫెస్టో గురించి ప్రస్తావించినప్పుడు కూడా స్పందన అంతంతమాత్రంగానే కనిపించింది. అధికారంలో ఉన్న ఐదేళ్లూ ఏనాడూ మార్కాపురం వైపు కన్నెత్తి చూడని బాబుగారు నేడు..మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లా చేస్తానంటూ ప్రగల్భాలు పలకడంపై స్థానికులు విమర్శిస్తున్నారు. కుటిల యత్నాలతో పింఛన్‌దారులను రోడ్డు పాల్జేసి..దాన్ని ప్రభుత్వంపై నెట్టేందుకు యత్నించడంపై సభకు హాజరైన వారు చీదరించుకున్నారు. పొరుగు ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు, బస్సుల ద్వారా జనాలను తరలించినప్పటికీ ఆశించిన స్థాయిలో రాకపోవడంపై ఆయన స్థానిక టీడీపీ నేతలపై మండిపడ్డారు. బాబు సోది ప్రసంగం కొనసాగుతుండగానే సగం పైగా జనం ఇంటిబాట పట్టారు.



టీడీపీ నేతల ర్యాలీతో ఆగిపోయిన అంబులెన్స్



జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీతో అభిమాని

బాబు సభలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు

చంద్రబాబు ఎన్నికల సభలో జూనియర్ ఎన్‌టీఆర్ అభిమానులు హల్‌చల్ చేశారు. ఎన్‌టీఆర్ ఫొటోలను బైక్‌లపై పెట్టుకొని నినాదాలు చేశారు. దీంతో టీడీపీ నాయకులు వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా బాబు ప్రచార సభ జరుగుతున్న సమయంలో అంబులెన్సు వచ్చిన దారి ఇవ్వలేదు. దీంతో స్థానికులు టీడీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆ పాపం టీడీపీదే

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి సురేష్



సింగరాయకొండ: పింఛన్లు తీసుకునేందుకు వృద్ధులు, వికలాంగులు పడుతున్న అగచాట్లు అన్నీ ఇన్నీ కావని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాపానికి కారణం ముమ్మాటికీ టీడీపీ అని ఆరోపించారు. పింఛన్‌దారులకు నేరుగా ఇంటి వద్దకే పింఛన్ డబ్బులు తీసుకెళ్లి ఒకటో తేదీ క్రమం తప్పకుండా అందిస్తున్న వలంటీర్ వ్యవస్థపై ఫిర్యాదులు చేసి పింఛన్ పంపిణీకి ఆటంకాలు సృష్టించింది టీడీపీ కాదా అని ఆయన ప్రశ్నించారు. వృద్ధులు, దివ్యాంగులు పింఛన్ డబ్బుల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈనెల అయితే బ్యాంకు వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. తొలి నుంచి వలంటీర్ వ్యవస్థపై టీడీపీ విషం చిమ్ముతూ ఎన్నో ఆరోపణలు చేయటమే కాక వారిపై అభ్యంతరకర విమర్శలు కూడా చేశారని ఆరోపించారు. ఇప్పుడు అదే నోటితో చంద్రబాబు అండ్ కో వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, వారి జీతాలు పెంచుతామని చెప్పడం వారి అవకాశవాద రాజకీయానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో మళ్లీ జగనన్న రావాలని వలంటీర్లంతా స్వచ్ఛందంగా రాజీనామా చేసి మరీ ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెప్పటానికి సిద్ధమయ్యారని, పింఛన్‌దారులు కూడా వీరికి తోడవుతారని మంత్రి సురేష్ అన్నారు.

దళితులపై దర్శి టీడీపీ అభ్యర్థి లక్ష్మి అక్కసు

దర్శి: టీడీపీ ప్రచారంలో భాగంగా దేవవరం పంచాయతీలో గల తమ కాలనీకి రావాలని ఎస్సీకాలనీ వాసులు టీడీపీ అభ్యర్థి లక్ష్మిని ఆహ్వానించారు. లక్ష్మి మాత్రం పల్లెలోకి రానని చెప్పి తిరస్కరించారు. దీంతో మీరు వస్తేనే ఓట్లేస్తాం.. లేకుంటే ఓట్లేయమని మహిళలు తేల్చి చెప్పారు. లక్ష్మి మాత్రం మీరు ఓట్లేయకపోతే పోండి.. నేను మాత్రం రానంటూ అసహనం వ్యక్తం చేసి వెనుదిరిగారు. దీంతో స్థానిక టీడీపీ నేతలు తీవ్ర అవమానానికి గురయ్యారు. ఎన్నికల సమయంలోనే ఇలా ఉంటే.. ఇక మామూలు రోజుల్లో ఆమె ఎలా ఉంటారోనంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కట్టుబడిపాలెంలో కూడా నెలకొంది. లక్ష్మి ప్రచార రథం దిగకపోవడంతో అక్కడ కూడా ఇదే సీన్ రిపీట్ అయింది.



ఎస్సీకాలనీ వాసులతో వాగ్వాదం చేస్తున్న లక్ష్మి

పార్టీలన్నీ ఏకమైనా వైఎస్సార్ సీపీదే గెలుపు

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పార్టీలన్నీ ఏకమైనా వైఎస్సార్ సీపీదే గెలుపు తథ్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. జయవరం, శివపురం, తూర్పునాయుడుపాలెం గ్రామాల్లో పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో పింఛన్లు పొందాలంటే కార్యాలయాలు, జన్మభూమి కమిటీల చుట్టూ రోజుల తరబడి తిరిగినా మంజూరయ్యేవి కాదన్నారు. ఇప్పుడు కూడా వలంటీర్లను పక్కన పెట్టి సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ ఎండకు అవస్థలు పడుతున్నారని.. పింఛనుదారుల ఉసురు చంద్రబాబు కచ్చితంగా తగులుతుందన్నారు. జగనన్న సీఎం అయ్యాక సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. కరోనా లాంటి కష్ట కాలంలో ఒక్క రూపాయి కూడా లంచానికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నగదు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. పేద ప్రజలకు మంచి చేస్తున్న జగనన్న పాలన, మేనిఫెస్టోలపై అవాకులు, చవాకులు పేలుతున్న స్వామికి అంత అర్హత లేదన్నారు. పేదల మరుగు దొడ్ల నిధులు, ఎర్ర గ్రావెల్, ఇసుక మాఫియా, నీరు చెట్టు నిధులు దోచిన నువ్వు నీతులు చెబుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ కానీలకు మంచి నీటి పైపు లైన్లు ఇవ్వకుండా కేవలం అగ్రవర్ణాలకే ఇంటింటికీ మంచి నీరు అందించి చేతులు దులుపుకుంటావా అని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఇంటింటికీ మంచి నీరు అందించామన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, జెడ్పీటీసీ మన్నె అరుణకుమారి, ఎంపీపీ పటాపంజు కోటేశ్వరమ్మ, జయవరం సర్పంచ్ మల్లవరపు పేరమ్మ, మల్లవరపు జయరామిరెడ్డి, మేదరమిట్ల భరత్‌రెడ్డి, మల్లవరపు సుధాకర్‌రెడ్డి, ఐనంపూడి కోటేశ్వరరావు, చింత వాసు, ముగర సురేష్, పెద్దకత్తుల కొండయ్య, ఇత్తడి వినోద్, చుండి సుధార్‌సూదులగుంట శ్రీహరిరావు, రావూరి ప్రవీణ్ కుమార్, మద్దులూరి శివాజీ, గౌతుకట్ల వెంకీ, చావల రామారావు, ఎలికా శ్రీనివాసరావు, చల్లా సుబ్బారావు, బుర్రా విజయమ్మ, అద్దంకి వెంకట దినేష్, గంగవరపు విద్యాసాగర్, యలసిరి నాగరాజు, పర్రె మాధవ, అద్దంకి హరిబాబు, జజ్జెర శ్రీను, పులగర మురళి, యకసిరి కోటిలింగం, యోగూరి రమేష్ పాల్గొన్నారు.



జయవరంలో పర్యటిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

రైతులకు మద్దతు ధర అందించాలి

టంగుటూరు: రైతులకు ప్రతి గ్రేడుకు మద్దతు ధర అందించాలని పొగాకు వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం స్థానిక వేలం కేంద్రంలో కె. ఉప్పలపాడు గ్రామాలకి చెందిన రైతులు 1014 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 964 కొనుగోలు జరగగా, 50 పొగాకు బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 296 కాగా, కనిష్ట ధర రూ. 209 పలకగా, సరాసరి రూ. 246. 64 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నారన్నారు.



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

పొగాకు సరాసరి ధర రూ. 253.15

కొండపి (సింగరాయకొండ): కొండపిలోని స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర రూ. 253.15 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. వ్యాపారులు ఎస్.ఎస్.కండ్రిక, పెట్లూరు, వర్ధినేనివారిపాలెం, జగ్గరాజుపాలెంకు చెందిన రైతులు 978 బేళ్ళు తీసుకొని రాగా 880 బేళ్ళు కొనుగోలయ్యాయి. వివిధ కారణాలతో వ్యాపారులు 98 బేళ్ళు తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 296, కనిష్ట ధర రూ. 205 పలికింది.

కొమ్ము కోటేశ్వరమ్మకు ఘన నివాళి

టంగుటూరు: ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు మాతృమూర్తి కోటేశ్వరమ్మ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పటణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రభుదాసు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి నివాళి అర్పించారు. రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, బీసీడి ఉదయకుమార్, తన్నీఎరు వీరనారాయణ, శిఖ ఇశ్రాయేలు, శిఖ మునలయ్య, కొమ్ము కోటేశ్వరరావు, దుగ్గిరాల పేర్రాజు, తేళ్ళ డేవిడ్, సోమేపల్లి మురళికృష్ణ, బిళ్లా అనీల్, సూదనగుంట వెంకటస్వామి, తిల్లిబిల్లి ఆశోక్, చక్కా నాగేశ్వరరావు, పందిటి ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరులో కొమ్ము కోటమ్మకు నివాళులర్పిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

నాన్నను ఆశీర్వదించండి

కొండపి (సింగరాయకొవండ): ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామని రాష్ట పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తనయుడు ఆదిమూలపు విశాల్ ఓటర్లరు అభ్యర్థించారు. కొండపిలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ తన తండ్రి సురేష్ రెండు సార్లు యర్రగొండపాలెం, ఒకసారి సంతనూతలపాడు ఎమ్మెల్యేగా గెలిచి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడిపారని, అభివృద్ధే ఆయన సిద్ధాంతం అన్నారు. కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న నాలుగు నెలల్లో ఎన్నో సమస్యలు పరిష్కరించి, రోడ్లు మరమ్మతులు, ఇంకా అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. కొండపి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తారని, జగన్‌మోహన్ రెడ్డి విధేయుడుగా నాన్న ఈ నియోజకవర్గంలోకి అడుగు పెట్టారన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కూడా మద్దతూ తెలపాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, వైస్ ఎంపీపీ కోటరాజు, ఆరికట్ల హరినారాయణ, శేఖర్ రెడ్డి, నారాయణ, చిన్నబ్బి, శివరాం, కోర్నేలు, వసంత్, ఇస్సాకు,నరసింహులు,శ్రీను పాల్గొన్నారు.



కొండపిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఆదిమూలపు విశాల్

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హుసేన్‌రెడ్డి

పామూరు: మండలంలోని వగ్గంపల్లెలో టీడీపీ నుంచి పలు కుటుంబాలు పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన చన్నులూరి సూర్య, చన్నులూరి సురేష్‌లతో పాటు పలు కుటుంబాల వారికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై పార్టీలో చేరుతున్నారన్నారు. రైతుసంఘం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి, మాదిరెడ్డి నారాయణరెడ్డి, సర్పంచ్ గోవర్ధన రాధాకృష్ణ, షేక్.ఖాజావళి, పోలు సుధాకర్‌రెడ్డి, రవికుమార్ రెడ్డి, గవిరెడ్డి రమణారెడ్డి, మూల కోటిరెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మాలకొండయ్యకు నివాళి



మాలకొండయ్య భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న కదిరి బాబూరావు

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురంకు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి బోయిన మాలకొండయ్య (65) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండగా గురువారం రాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా శుక్రవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, కదిరి విద్యాసంస్థల సీపీ కదిరి పార్థసారధి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి పలువురు నాయకులు మాలకొండయ్య నివాసానికి వెళ్లి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారివెంట సంగిశెట్టి పీరయ్య, పలువురు ఉన్నారు.

42 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

సింగరాయకొండ: మండలంలోని పాకల గ్రామానికి చెందిన 7 గురు, సోమరాజుపల్లి పంచాయతీ 16 మంది, మూలగుంటపాడు–1,2 గ్రామ సచివాలయాలకు సంబంధించి 16 మంది, సింగరాయకొండ పంచాయతీకి చెందిన 3 కలిపి మొత్తం 42 మంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఈమేరకు ఎంపీడీఓ నాగేష్‌కుమారి శుక్రవారం తెలిపారు. వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేస్తామని వివరించారు.

కొండపి (సింగరాయకొండ): మండల పరిధిలో 22 మంది వలంటీర్లు స్వచ్ఛందగా మూకుమ్మడి రాజీనామాలు చేశారు. 2024లో మరలా జగన్‌మోహన్ రెడ్డిని రెండో సారి ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కోసం తాము కృషి చేస్తామన్నారు. కొండపి–1లో 7 గురు, కొండపి–2 (కట్టవారిపాలెం)లో 7 గురు, చోడవరంలో 8 మంది రాజీనామ చేశారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి

సింగరాయకొండ: కొండపి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పన జరగాలంటే రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఊళ్లపాలెం పంచాయతీ కొత్తపాలెం, బావివద్ద పాలెంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఎంపీటీసీలు పురిణి శ్రీనివాసులరెడ్డి, తంబు ఆదినారాయణ, పాకనాటి సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి, తంబు రఘురామయ్య, కారాని నాగేశ్వరరావు, పివి రెడ్డి, పాకనాటి రమణారెడ్డి, బిళ్లా కోటేశ్వరరావు, ఆరేటి లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఊళ్లపాలెం మత్స్యకార పాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న బత్తుల సుప్రజ


ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కాన్వాయ్


జగన్‌మోహన్‌రెడ్డిని చూసిన ఆనందంలో..


జగనన్నకు అభివాదం చేస్తున్న ప్రజలు


కనిగిరి ప్రచార సభకు హాజరైన అశేష జనవాహిని


ప్రచార రథంపై సీఎం జగన్‌తో చెవిరెడ్డి, దద్దాల, చింతలచెరువు, వైఎం ప్రసాద్‌రెడ్డి


బస్సులో ప్రయాణికులతో చెవిరెడ్డి కరచాలనం


ఉరిమే ఉత్సాహం


టీ తాగుతున్న చెవిరెడ్డి పక్కన తాడిపర్తి, కదిరి, వెన్నా


జగనన్న సభకు ఉత్సాహంగా వెళ్తున్న మహిళలు

జన నీరాజనం

ఎన్నికల ప్రచారంలో భాగంగా కనిగిరికి వచ్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జన నీరాజనం పలికారు. మండుటెండను లెక్క చేయకుండా తమ అభిమాన నేతను చూసేందుకు భారీగా తరలివచ్చారు. భారీగా తరలివచ్చిన అభిమాన సంద్రంతో కనిగిరి కిక్కిరిసిపోయింది. జై జగన్.జై జై జగన్ నినాదాలతో పట్టణం మార్మోగిపోయింది. నిప్పులు కక్కే ఎండను లెక్క చేయకుండా సీఎం ప్రసంగాన్ని ఆద్యంతం విన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ చింతం గుంట్ల సాల్మన్‌రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, వైస్ ఎంపీపీ గాలిబోయిన ధనుంజయ్, లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీను, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణా, దేవరాజ్, పోతిరెడ్డి రాజారెడ్డి, తమ్మినేని



సుజాత, ఎస్కే జాస్మీన్, దాసరి మురళీ, శ్రీరాం సతీష్, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దేవకి సత్యావతి, పులి విజయలక్ష్మి, దేవకి రాజీవ్, ఎస్కే కరీముస్‌ఖాశింసా, పసుపులేటి దీప, ఎస్కే ఖాజా, చింతం శ్రీను, జి.అబ్రహం లింకన్, పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చి రెడ్డి, ఎస్కే జిలానీ బాషా, డాక్టర్ రసూల్, పెరుగు మురళీ కృష్ణా, కంటు గురవయ్య, మీరావలి, నాగూర్‌వలి, రహిమాన్, కనమర్లపుడి లక్ష్మి మోహన్, నాగూర్‌బీ, భారతీ, నాగమణి, ప్యారీజాన్, మన్సూర్, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, దాదిరెడ్డి మాలకొండా రెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, గ్యాస్ సందాని, నాని పాల్గొన్నారు. – కనిగిరి రూరల్

కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దాం

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్


ఈవీఎం మిషన్‌పై అవగాహన కల్పిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ: కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించి కొండపి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల నిర్వహణపై కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తన విజయం ఎప్పుడో నిర్ణమైందని, దేవుడు ఎప్పుడో నా విజయాన్ని నిర్ణయించాడని ఈవీఎం మిషన్‌లో తన గుర్తు ఒకటో స్థానంలో ఉండటమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈసారి కొండపి గడ్డపై పార్టీ జెండా ఎగరాల్సిందేనన్నారు. మీలో ఉన్న విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం కృషి చేయాలని హితవు పలికారు. ఇప్పటి వరకు మనం పడిన కష్టం ఒక ఎత్తయితే, ఈ వారం రోజులు పడే కష్టం మరొక ఎత్తన్నారు. ఈ వారం రోజులు మనం కష్టపడి ప్రతి ఓటర్‌ను మూడు సార్లు తప్పనిసరిగా కలవాలన్నారు. మొదటిసారి కలిసినప్పుడు జగనన్న మేనిఫెస్టో వివరంగా చెప్పాలని రెండోసారి ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుపై ఏవిధంగా నొక్కాలో ఓటరుకు తెలియజేయాలని, మూడోసారి కలిసినప్పుడు ఓటరుకు ఓటు స్లిప్ అందించాలని సూచించారు. పచ్చపత్రికలు, ప్రతిపక్షాలు కొండపి వైఎస్సార్ సీపీలో విభేదాలు ఉన్నాయని ప్రచారం చేస్తున్నాయన్నారు. గురువారం కొణిజేడులో టీడీపీ శ్రేణులు రోడ్డున పడి కొట్టుకున్నారన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటానన్నారు. 2019లో టీడీపీ 56 పేజీల మేనిఫెస్టో తీసుకువస్తే జగనన్న ఒక పేజీలో నవరత్నాల పథకాలను ప్రకటించి 151 సీట్లు సాధించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. అనంతరం ఈవీఎం మిషన్లలో బటన్ ఏ విధంగా నొక్కాలో అవగాహన కల్పించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, షేక్ పటేల్, పామర్తి మాధవరావు, షేక్ సుల్తాన్, షేక్ అబ్దుల్లా, సోమిశెట్టి సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి చేస్తాం

సింగరాయకొండ: మండలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి అన్నారు. శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హనుమాన్‌నగర్‌లో మాట్లాడుతూ మండలంలో వీధిలైట్లు, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, పంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. పాకల బీచ్‌ను పర్యాటకానికి అనుకూలంగా తీర్చిదిద్దుతామన్నారు. వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి, పామర్తి మాధవరావు, షేక్ సర్దార్ బాషా, కొక్కిలిగడ్డ హనుమంతరావు, మణికంఠ యాదవ్ పాల్గొన్నారు.


సింగరాయకొండ: ఎన్నికల ప్రచారంలో మంత్రి సురేష కుమార్తె ప్రిస్టి

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

కొండపి (సింగరాయకొండ): ఎలక్షన్ విధులు నిర్వహించే వారికి వివిధ డిపార్ట్‌మెంట్ వారు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ఆర్.ఒ.ఎ.కుమార్ తెలిపారు. 4వ తేదీ ప్రిసైడింగ్.. అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ కి, 5 నుంచి 7వ తేదీ వరకు ఓపీఓలు, మిగిలిన పోలింగ్ సిబ్బంది, పోలీస్, ఆర్టీసీ సిబ్బంది కొండపి ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.7, 8 తేదీల్లో హోం ఓటింగ్ కు అవకాశం ఉంటుందన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు

- చెన్నిపాడు, బోగనంపాడు గ్రామాల్లో టీడీపీ నుంచి 15 కుటుంబాలకు చెందిన 50 మంది వైఎస్సార్ సీపీలో చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సురేష్


చెన్నిపాడులో మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

పొన్నలూరు: మండలంలోని చెన్నిపాడు, బోగనంపాడు గ్రామాల్లో టీడీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. రెండు గ్రామాల నుంచి టీడీపీకి చెందిన మంది టీడీపీ కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై నమ్మకంతో టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో చెన్నిపాడు గ్రామానికి చెందిన మామిడి శ్రీను, మామిడి రామయ్య, కాలే వెంకటేశ్వర్లు, కాలే మల్లికార్జున, నామతోటి మల్లికార్జున, నామతోటి మాధవ, గుత్తి కోటేష్, బోగనంపాడు గ్రామానికి చెందిన బిళ్లా బీమయ్య, బిళ్లా చినకొండయ్య, బిళ్లా పెద కోటయ్య, షేక్ హామద్, షేక్ పెద ఆదాంషా, షేక్ మహబూబ్ బాషా, షేక్ హామద్ బాషా పాటు వారి కుటుంబ సభ్యులు 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి, సర్పంచ్ బడుగు సత్యకుమార్, దరిమడుగు కొండలరావు, కొలనేని మాలకొండయ్య, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, వెన్నపూస మాల్యాద్రి రెడ్డి, గుత్తి భాస్కర్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

సింగరాయకొండ: మండలంలోని సింగరాయకొండ పంచాయతీ శ్రీ రాములమ్మ కాలనీ, కనుమళ్ల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు శుక్రవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. శ్రీరాములమ్మ కాలనీకి చెందిన కాలనీ పెద్ద బొజ్జ అంజనేయులుతో పాటు 29 కుటుంబాలు, కనుమళ్ల పంచాయతీకి చెందిన చెన్నికళ్ల రాజు కుటుంబ సభ్యులు పార్టీలో చేరారు. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ పేదల బతుకులు బాగుండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి, షేక్ పటేల్, షేక్ సలీం బాషా, 12వ వార్డు మెంబర్ కరిముల్లా, చిన్నకత్తుల రాములమ్మ, స్వరూప, రోశమ్మ, షేక్ కరీం, షేక్ జానీ బాషా, షేక్ మస్తాన్, షేక్ జూలీ, మాజీ సర్పంచ్ తన్నీరు రమణయ్య, చొప్పర శివ, షేక్ యస్దాని పాల్గొన్నారు.


బొజ్జ ఆంజనేయులుకు పార్టీ కండువా కప్పుతున్న మంత్రి సురేష్

సీఎం సభకు భారీగా తరలిన నేతలు

పామూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కనిగిరిలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రచార సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ర్యాలీకి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి జెండాఊపి ర్యాలీగా కనిగిరి తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, పోలినేని శ్రీనివాసులు, చల్లా సుబ్బారావు, కె.రవికుమార్‌రెడ్డి, ఎం .గురవయ్య, జె.గోవిందయ్య, జి.వెంకటేశ్వరరెడ్డి, ఓగూరి ఏడుకొండలు, సూరిపోగు మాల్యాద్రి, కేతు రమేష్‌రెడ్డి, మీరావళి, షేక్.అబ్దుల్, యాటా రాఘవేంద్ర, ఎంఏటీ నాయబ్, యం.రామసుబ్బారెడ్డి, రంగారెడ్డి, జి.కొండారెడ్డి, గుంటుపల్లె సుబ్బరాయుడు, కోడూరి రామసుబ్బారెడ్డి, గుంటుపల్లె చెంచురామయ్య తదితరులు ఉన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని 23 పంచాయతీల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కనిగిరి తరలివెళ్లిన వాహనాలకు పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి జెండాఊపి ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, ముత్యాల భరతీనారాయణరెడ్డి, ముదుమాల నారాయణరెడ్డి, పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతి రెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, టీయూసీ అధ్యక్షుడు మేకల బాలు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రాధాకృష్ణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, బొట్లా చిరంజీవి, యం.అటేలయ్య, మన్నేపల్లి పెద్దన్న ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

హనుమంతునిపాడు: కనిగిరిలో జరిగిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రచార సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఎంపీపీ గాయం సావిత్రి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, వైఎస్ ఎంపీపీ బెంజి, రుద్రపాటి శోభ, గృహ సారధులు కన్వీనర్ మద్ది తిరుపతయ్య, నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఉసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, బీసీ సంఘ నాయకులు వెంకటకాశయ్య మైనార్టీ సంఘ అధ్యక్షుడు మౌలాలీ, సర్పంచ్ కత్తిరాజారావు, మండల మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాల బేబి, పి. శ్రీనివాసులరెడ్డి, జిల్లా సేవాదళ్ కార్యదర్శి జి.రమణారెడ్డి, ఎంపీసీటీ టి.తిరుపతరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, నేతలు పాల్గొన్నారు.

పీసీపల్లి: కనిగిరిలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రచార సభకు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ పోలు జయరామిరెడ్డి, మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గుంటుపల్లి నుంచి మాల కొండారెడ్డి , ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చారు.

వెలిగండ్ల: కనిగిరిలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రచార సభకు మండలం నుంచి భారీగా పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేఏసీ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్, నాయకులు వై నాగూర్‌యాదవ్, కటికల వెంకటరత్నం, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, దడ బాలయ్య, గిద్దా బ్రహ్మయ్య, సైకం ఏడుకొండలు, యెలికె రమణయ్య, తమ్మినేని శివరామయ్య, తాతపూడి నవకుమార్, తాతపూడి శ్యామ్, మారం వెంకటేశ్వరరెడ్డి, కె.వెంకట్రామయ్య, గాలి తిరుపతిరెడ్డి,.టి నాని, గంజి రవీంద్ర వెళ్లారు.


సీఎస్‌పురం తరలివెళుతున్న నాయకులు


పీసీపల్లి నుంచి తరలివెళుతున్న నేతలు, కార్యకర్తలు


నందనవనం పంచాయతీ నుంచి తరలిన నేతలు


పామూరు నుంచి సీఎం సభకు తరలుతున్న నేతలు


వెలిగండ్ల నుంచి తరలివెళ్లిన నేతలు